నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

ఈద్గాను అభివృద్ధి చేసుకుందాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ ఈద్గా ను అన్ని విధాలా అభి వృద్ధి చేసుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రానున్న రంజాన్ పండుగను పురస్కరించుకుని మహ బూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గాను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఆ స్థాయిలో మహబూబ్‌నగర్‌లోని ఈద్గాను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కోటి యాభై లక్షల నిధులు మంజూరయ్యాయని, ఇంకా ఈద్గా వద్ద అవసరమున్న ముఖ్యమైన పనులకు ఎస్టి మేషన్స్ చేయించాలని ఈద్గా ప్రతినిధులకు సూచించారు. రంజాన్, బక్రీద్ పండుగ సందర్భంగా దాదాపు 40 వేల మంది ఈద్గాకు వచ్చి ప్రార్థనలు చేసుకొంటారని ఇక్కడ వచ్చి ప్రార్థనలు చేసుకొనే వారికి అన్ని విధాలా ఏర్పాట్లు చేయాలని ఈద్గా నిర్వాహ కులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబే దుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అజ్మత్ అలి, సాదుల్లా, మోయిన్ అలి, అంజద్, రాషెద్ ఖాన్, ఖాజా పాషా, మోసిన్, జహీర్, ఇసా అమోది, ఇబ్రహీం ఖాద్రి, తాహేర్, ఇదిరీస్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే



నవతెలంగాణ - హన్వాడ

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు పెద్ద పీట వేస్తుందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న మహ బూబ్‌నగర్ ఎంఎల్ ఏ యెన్నం శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. గురువారం మం డలం లోని వేపూర్ గ్రామం లో 15లక్షల ఎస్ డీ ఫ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న యాదవ కామ్యూనిటీ భవనంనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్వాడ మండల అభివృద్ధికి రూ. 6కోట్లతో అనేక ప్రణాళిక లు సిద్ధం చేశామని అన్నారు. అందులో భాగంగా వేపూర్ గ్రామంలో రూ.50లక్షలతో రోడ్లు, డ్రైనేజీ లు అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా గత ప్రభుత్వం చేసిన అప్పుల కు మిత్తి లు అసలు కట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. రైతులకు రుణ మాఫీ ఏక కాలం లో 2లక్షలరుణ మాఫి చేశామని అన్నారు ఉచిత విద్యుత్ మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని అన్నారు సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తు న్నామని అన్నారు. ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తామని అన్నారు. వేపూర్‌లో నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం పను లని పరిశీ లించారు. రూ.1 కోటి 50లక్షలతో కిష్టాంపల్లి నుంచి జూలపల్లి వరకు నిర్మి స్తున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఇబ్రహీంబాద్‌లో రూ. 5లక్షల తో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లోముడ చైర్మన్ లక్ష్మన్ యాదవ్ గ్రంధాలయం చెర్మన్ మల్లు నర్సింహారెడ్డి గొర్రెల కాపారుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్ డి సి సి కార్యదర్శి సిరాజ్ ఖాద్రి బుద్దారం సుధాకరరెడ్డి వి మహేందర్ వేముల కృష్ణయ్య కృష్ణయ్య యా దవ్ నవనీతమ్మ బాలిరెడ్డి ప్యాట సత్య రెడ్డి ఎర్ర ఆంజనేయులు జోగు వాసు మల్లేష్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి స్వరూపరెడ్డి మాసయ్య గోపాల్ యాదవ్ యా దవరెడ్డి ఎంపీడీఓ ఏశోదమ్మా తహసీల్దార్ కిష్ట్యానాయక్ పాల్గొన్నారు.

ఉదండాపూర్ పరిహారంలో పంపిణీలో భారీ అక్రమాలు

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ - జడ్చర్ల

ఉదండాపూర్ రిజ్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూ పరిహారం చెల్లింపులోనూ, పునరావాసం ప్యాకేజీ ఇవ్వడంలోనూ జరిగిన అక్రమాలపై అధికారులు మరోసారి పునర్విచారణ జరిపించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉదండాపూర్‌కు చెందిన పలువురు నిర్వాసితులు గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి భూ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంగా అధికారులు కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులు ఈ అక్రమాలకు సంబంధించిన పలు ఆధారాలను కూడా చూపించడంతో ఈ విషయంగా అనిరుధ్‌రెడ్డి స్పందించారు. ఉదండాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించడంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని చెప్పారు. భూమి ఒకరిది అయితే దానికి సంబంధించిన పరిహారం ఇంకొకరి ఖాతాల్లోకి జమ చేసారని ఈ కారణంగా నిజమైన బాధితులు పరిహారం కోసం ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ధరణిలో పేర్లు, పట్టా పాసుపుస్తకాలు ఒకరి పేరిట ఉంటే దానికి సంబంధించిన పరిహారాలు ఇంకొకరి పేరిట జమ చేశారన్నారు. భూమి ఒకరిదైతే పరిహారాలు ఇంకొకరి చెల్లించిన సంఘటనలు అనేకం జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ గైరాన్ భూములను కూడా పట్టా భూములుగా చూపించి పరిహారాలు దండుకున్నారని చెప్పారు. గైరాన్ భూ ములకు చెందిన పరిహారాలు బీఆర్ఎస్ నేతల ఖాతాల్లోకి జమ చేశారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులతో పాటుగా అప్పట్లో ఉన్న ఎమ్మార్వో, ఆర్ఐ కూడా అక్రమార్కులకు సహకరించి ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి తండాలు, వల్లూరు గ్రామాల్లో సర్వే పూర్తి కాగా ప్రస్తుతం ఉదండాపూర్‌లో ఈ సర్వే జరగకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఉదండాపూర్‌లో బినామీ వ్యక్తుల పేర్లు చేర్చి ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాలని బీఆర్ఎస్ నాయ కులు చేసిన కుట్రలు బయటపడతాయనే ఉద్దేశ్యంతోనే విచారణ జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఉదండాపూర్ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై తాను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతానని వెల్లడించారు. పున రావాసం ప్యాకేజీకి సంబంధించి పరిహారం పెంపు కోసం తాను కృషి చేస్తు న్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు ఈ విషయాన్ని కప్పి పుచ్చి ప్రాజెక్టు పను లను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదండాపూర్ భూ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై తక్షణం పునర్విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు ఊతమిచ్చిన అప్పటి తహసీల్దార్, ఆర్ఐల పాత్రపై కూడా విచారణ చేయాలని కోరారు. ఈ అక్రమాలకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరుపెట్టాలి

నవ తెలంగాణ- గండీడ్

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని గురువారం జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత,తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సమితి అధ్యక్షులు అంబాల గౌడ్ మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి, మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం వైస్ ఎంపీపీ బాయికాడి ఈశ్వరయ్య గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస గౌడ్,మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు కీర్తి లత గౌడ్ రాష్ట్ర నాయకులుకామరెడ్డి సంపత్ గౌడ్,పెంబర్తి గౌడ సంఘం నాయకులు బాలరాజు గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,సత్తయ్య గౌడ్, పాండరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్టాపన

నవ తెలంగాణ - రాజాపూర్

మండల కేంద్రంలో గురువారం పోచమ్మ,పరశురాముల స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపీపీ మన్మగళ్ళ నర్సింలు, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

హన్వాడ : మండలంలోని దాచాకాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు తండ్రి చెన్న కిష్టప్ప మృతి చెందాడు. ఈ విషయం తెలుకొని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి రూ.10వేలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీ. మహేందర్ ,రాజేందర్‌రెడ్డి,రాజు నాయక్,మాజీ సర్పంచ్ బాలకిష్టరెడ్డి, లక్ష్మన్ , శ్రీనివాసులు, సీపీఐ శంకర్‌లు పాల్గొన్నారు.

15 నుంచి మన్యంకొండలో పద్యనాటక ప్రదర్శనలు

- శ్రీమిత్ర కళానాట్యమండలి ప్రధాన కార్యదర్శి వీ.నారాయణ



మహబూబ్‌నగర్ : మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలను పురస్కరించుకొని శ్రీమిత్ర కళానాట్య మండలి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 15వ తేదీ నుంచి 18 వరకు న పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు శ్రీమిత్ర కళా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి వీ. నారాయణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం తెలంగాణ చౌరస్తాలోని వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో గురువారం పద్య నాటక ప్రదర్శనలపై శ్రీ మిత్ర కళా నాట్యమండలి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమిత్ర కళా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలను పురస్క రించుకొని తమ సంస్థ ఆధ్వర్యంలో పద్యనాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 15న శాస్త్రీయ నృత్య ప్రదర్శన, మయసభ దుర్యోధన ఏకపాత్రాభినయం, శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టం, శ్రీకృష్ణ రాయబారం పూర్తినాటకం, 16న శ్రీరామాంజనేయ యుద్ధ సీను, శ్రీకృష్ణ రాయబారం, కౌరవసభ, దేవేంద్ర సభ, 17న శ్రీకృష్ణాంజనేయ యుద్ధ ఘట్టం, మయసభ దుర్యోధన, 18న అన్నమయ్య సంకీర్తనా లహరి, భజనలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీమిత్ర కళా నాట్యమండలి ఉపాధ్యక్షులు ప్రభాక రాచారి, నర్సింహులు, మాధవరాజు, రాజు, చిన్నారెడ్డి, దామోదర్ , శేఖరాచారి, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

చేదెక్కిన చికెన్



- బర్డ్‌ఫ్లూతో జిల్లాలో అలజడి
- చికెన్ ప్రియుల్లో ఆందోళన
- అంతరాష్ట్ర చెక్‌పోస్టుల దగ్గర పెంచిన నిఘా

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న బర్డ్ ఫ్లూ వైరస్‌తో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అలజడి మొదలయ్యింది. ఎక్కడా వైరస్ లక్షణాలు లేకున్నా.. అంతరాష్ట్ర చెక్‌పోస్టులయిన నారాయణపేట జిల్లా కృష్ణ, గద్వాల జిల్లా అలంపూర్ దగ్గర నిఘా ఏర్పాటు చేశారు. అనుమానం వచ్చిన కోళ్ల వాహనాలను తిరిగి వెనక్కి పంపుతున్నారు. చెక్‌పోస్టుల దగ్గరే పరీక్షలు నిర్వహించి జిల్లాకు వదలుతున్నప్పటికీ అనుమానాలు నివృత్తి కావడం లేదు. దీంతో వారంరోజులుగా చికెన్ ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. వారం రోజుల క్రితం కేజీ.రూ. 220 ఉంటే బుధవారం 170 పడి పోయింది. బర్డ్‌ఫ్లూ సోకిన చెకిన్ తింటే వైరస్ సోకుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి లక్షణాలు ఏమీ లేవని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పశువైద్యాధికారులు చెబుతున్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ లక్షణాలు ఏమి లేనప్పటికీ పక్క రాష్ట్రంలో ఉధృతిని చూసి ప్రజలు బయపడుతున్నారు. పౌల్ట్రీ యజమానులు సైతం ఆందోళన చెందుతున్నారు. అయితే జిల్లాలో వ్యాధి గుర్తించి నియంత్రించడానికి రాపిడ్ రెస్పాన్స్ టీంలు ఏర్పాటు చేశారు. ప్రతి మండలానికి ఒక టీం ఉండి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తూ.. వైరస్ కనబడితే నివారణ చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కోళ్ల ఫాంల దగ్గర బయో సెక్యూరిటీ ఏర్పాటు చేసుకుంటే వైరస్ ప్రమాధం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఫాంలోకి వెళ్లేవారు బయటకు వచ్చేవారు సైతం షానిటైజ్ చేసుకోవాలని చెబుతున్నారు. ఎంత చేసినా ఇతర రాష్ట్రాల నుండి ఫుడ్, ఇతర మెడిసిన్ తెచ్చే సమయంలో వైరస్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వైరస్ వల్ల జిల్లాలో చికెన్ ప్రియులు తినడం మానేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1500 కోళ్లఫారాలు ఉంటాయి. రెండు కోట్లకు పైగా బయిలర్ కోళ్లు మరో 50 లక్షలు లేయరు కోళ్లు ఉంటాయి. 10 లక్షల నాటు కోళ్లు ఉంటాయి. తెల్ల పశువులు 10 లక్షలు, నల్లవి ఐదు లక్షలు, గొర్రెలు 50 లక్షలు, మేకలు 10 లక్షలు ఉంటాయి. కోళ్లతో పాటు ఇతర మూగ జీవాలకు సైతం ఈ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయి.

పెంచిన నిఘా ..

అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర నిఘా పెంచారు. జోగులాంభ గద్వాల జిల్లాలోని అలంపూర్ సమీపంలోని పుల్లూరుదగ్గర నారాయణపేట జిల్లా కృష్ణ మండల పరిధిలో ఉన్న చెక్ పోస్టుల దగ్గర గట్టి నిఘా పెట్టారు. కోళ్లతో వచ్చిన వాహనాలను వెనక్కి పంపుతున్నారు. మరికొన్నిటిని ఇక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి జిల్లాకు వదలుతున్నారు. ముఖ్యంగా మండలానికో రాపిడ్ రెస్పాన్స్ టీంలు ఏర్పాటు చేశారు. కోళ్లఫాంల దగ్గర రైతులకు విలువయిన సూచనలు సలహాలు ఇస్తూ.. చైతన్యం చేస్తున్నారు. శానిటైజ్‌ను చేస్తూ వైరస్ నివారణ చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు.

జిల్లాలో ఎక్కడా బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవు..

జిల్లాలో బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఏమీ లేవు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవంసరం లేదు. ముఖ్యంగా అంత రాష్ట్ర చెక్‌పోస్టుల దగ్గర గట్టి నిఘా పెట్టారు. అనుమానాలు వచ్చిన వాహ నాలను వెనక్కి పంపుతున్నారు. మన జిల్లాలో ముఖ్యంగా కోళ్ల ఫారాల దగ్గర షానిటైజ్ చేసుకోవాలి. ముఖ్యంగా వలస పక్షుల నుంచి వచ్చే వైరస్ నివారణకు చర్యలు తీసుకోకపోతే పెద్ద ముప్పు ఏర్పడుతుంది. కోళ్ల అధికంగా చనిపోతుంటే పశువైద్యాధికారిని సంప్రదించాలి. హెల్ప్‌లైన్ నెంబరు. 040 2314876కు ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందండి

- రమేష్, జిల్లా పశువైద్యాధికారి, నాగర్‌కర్నూల్.

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ - మహబూబ్ నగర్(భూత్పూర్)

మహబూబ్ నగర్ (భూత్పూర్)ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీకి వచ్చిన రోగులతో మాట్లాడారు. పీ.హెచ్.సీ.లో ఓ.పీ.గురించి మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఓ.పీ.లో నమోదైన రోగులు ఎటువంటి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి చికిత్సకు వస్తున్నారు అడిగారు.గురువారం 70మంది రోగులు జ్వరం.బీ.పీ షుగర్,నీరసం,ప్రమాద కేసులు, గర్భిణీలు,ఫుడ్ పాయిజన్, చిన్న పిల్లల కేసులు రావటం జరిగిందని వివరించారు. ఆసుపత్రిలో లేబర్ రూంను సందర్శించి అప్పుడే నార్మల్ డెలివరీ జరిగి తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్న మహిళను పరిశీలించారు. ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నీషియన్,సూపర్ వైజర్ సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.మందుల కొరత లేదని తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ప్రభుత్వ యునానీ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం కు ప్రతి రోజూ సరాసరి 30 నుండి 35 మంది రోగులు వస్తారని తెలిపారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ ను పరిశీలించారు.వెల్ నెస్ సెంటర్ లో ఉదయం, సాయంత్రం రెండు గంటలు ఇద్దరు యోగా శిక్షకులు క్లాస్ లు నిర్వహిస్తున్నట్లు యునానీ ఆరోగ్య వైద్య కేంద్రం డాక్టర్ వివరించారు.ఆసుపత్రి లో మందులు లభ్యత గురించి తెలుసుకున్నారు. పట్టణం లో పాఠశాల, అంగన్ వాడి కేంద్రం తనిఖీ అనంతరం పాల్కొండలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో 6 వ తరగతి విద్యార్థుల చే ఇంగ్లీష్,తెలుగు పాఠ్యాంశాలు చదివించి పఠనా నైపుణ్యాలు పరీక్షించారు. విద్యార్థులకు చదవడం, రాయడం బోధించాలని, ప్రతి విద్యార్థి లో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలని అన్నారు. కేవలం పదవ తరగతి విద్యార్థుల పట్లనే కాకుండా ప్రైమరీ తరగతి నుంచి విద్యార్థులు బాగా చదివేలా శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాల లో కిచెన్ షెడ్ నిర్మాణం కు అంచనాలు రూపొందించాలని విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం పాల్కొండ పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీని తనిఖీ చేశారు. అంగన్వాడీలోని ఇద్దరు పిల్లల బరువును కొలిచి పరిశీలించారు. ఒక్కరి బరువు తక్కువగా ఉండడం గమనించారు. పిల్లలకు, గర్భిణీ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్ర మంగా అంద చేయాలని,వారి బరువు,ఎత్తు పర్యవేక్షణ చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీ. ఈ. ఓ ప్రవీణ్ కుమార్, సీఎంఓ బాలు యాదవ్, భుత్పూర్ పీ.హెచ్.సీ. మెడికల్ ఆఫీసర్ డా. అబ్దుల్ రబ్ ,ప్రభుత్వ యునానీ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఎం.డీ. జహీరుద్దీన్ తదితరులు ఉన్నారు.

వినూత్నంగా పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేకపోతే ఈ నెల 19న వైద్య విధాన కమిషనర్ కార్యాలయం ముట్టడించనున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పీ సురేష్ పేర్కొన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూ నియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో గురువారం జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ కార్మికులు పట్టణంలోని కల్వకుర్తి రహదారిపై ప్రజలు, వ్యాపారస్తులు, వాహనదారులతో వినూత్నంగా భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ. సురేష్ మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రులలో వరాక్కర వేతనాలతో వెట్టి చాకిరికి గురవుతున్న పారిశుద్ధ్య కార్మికు లకు పోయిన సంవత్సరం జులై నుంచి ఇప్పటివరకు వేతనాల బడ్జెట్ విడుదల చేయకపోతే కార్మికుల జీవనం గడిచేది ఎలా అని ప్రశ్నించారు. సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులను నిలదీస్తే ప్రభుత్వం నుంచి బడ్జెట్ రావడం లేదని, అయినా అధికారుల సూచన మేరకు మూడు నెలల వేతనాలు అడ్వాన్సు గా చెల్లించామని మిగిలిన ఆరు నెలలు జీతాలు బడ్జెట్ వస్తేనే తప్పా చెల్లించలేమని చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించని ఫలితంగా కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లల ఫీజులు ఇంటి అద్దెలు నెలవారి ఈఎంఐలు పొదుపు సంఘాల డబ్బులు చెల్లింపులు చేయలేని దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతం అప్పుల వడ్డీకి కూడా సరిపోవడంలేదని వాపోయారు. బకాయి వేతనాల కోసం గత నెలలో రాష్ట్ర వైద్య విధాన కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కి ఆందోళన నోటీసులు అందజేసిన చలనం లేని కారణంగా దాదాపు పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక రూపాలలో ఆందోళనలు చేపడుతున్నారని అన్నారు. వేతనాలు చెల్లించకపోతే ఈ నెల 19న రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మందితో హైదరాబాద్ కోఠి లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కార్యాలయం ముట్టడి జరుపుతామని హెచ్చరించారు. మానవత దృక్పథంతో ప్రభుత్వం తక్షణమే ఏడు నెలల పెండింగ్ వేతన బడ్జెట్ ను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు భాగి కృష్ణ యాదవ్,ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు నరసింహ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి నేతలు కార్మికులు నవీన్, పేర్మల్, రాజేష్, యాదమ్మ ,శ్రీలత, భార్గవి, చెన్నమ్మ, నీరజా, నర్సమ్మ, అలివేల, మంగమ్మ సుక్కమ్మ పాల్గొన్నారు.

భక్తులు అనుభూతి పొందేవిధంగా ఏర్పాట్లు

- రథోత్సవంలో ఎమ్మెల్యే, కలెక్టర్,ఎస్పీ, ముడా చైర్మన్, గ్రంథాలయ చైర్మన్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు అనుభూతి పొందే విధంగా ఏర్పాట్లు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి రథోత్సవానికి కలెక్టర్ ఎస్పీతో పాటు ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నట్లు తెలిపారు. దేవాలయ పరిసర ప్రాంతాలు భక్తజ నంతో కిటకిటలాడాయి. తేరు, కోనేరు మైదానాలు, ఘాట్‌రోడ్లు మొత్తం గోవింద నామస్మరణతో మార్మో గాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని, గరుడ వాహన సేవ, స్వామివారి రథోత్సవం కనులపండువగా సాగింది. కొండపై నుంచి స్వామివారిని మంగళ వాయిద్యాల నడుమ పల్లకి సేవ నిర్వహిస్తూ, గరుడ వాహనంలో భక్తుల మధ్యకు తీసుకొచ్చారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గారు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకొని మంచి అనుభూతితో తిరిగి వారివారి గమ్యస్థానాలకు క్షేమంగా వెళ్ళేందుకు క్షేత్రస్థాయిలో అందరూ పనిచేయాలని సూచించారు. భక్తులకు మీరు చేసే సేవలు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికే చెందుతాయని ఆయన చెప్పారు. ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు, ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సంవ త్సరం బ్రహ్మోత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, ఎస్పీ శ్ డి జానకి, ఆలయ కమిటీ చైర్మన్ అల హరి మధుసూదన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, గోవింద్ యాదవ్, నాయకులు జాజిమొగ్గ నరసింహులు , పాపారాయుడు, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, మన్యం కొండ దేవస్థానం పాలక మండలి సభ్యులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

అడ్డాకుల మండలం, గుడిబండ గ్రామంలో, బైండ్ల నరసింహ, పల్లవి, మణెమ్మ విజయరామరాజులపై దాడి చేసి, చంపడానికి ప్రయత్నం చేసిన ఆధిపత్య కులానికి చెందిన శివ, శివశంకర్‌లను అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య డిమాండ్ చేశారు. గురువారం బస్టాండ్ దగ్గర ధర్నా చేశారు. ఈ ధర్నా కార్యక్రమం జిల్లా నాయకులు, ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ధర్నాలు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లా డుతూ పదో తేదీన రాత్రి 8గంటల ప్రాంతంలో రోడ్డు ప్రక్కన నిలబడిన, విజయ రామ రాజు పై తప్ప తాగి వచ్చిన శివ శివ శంకర్ లు సైకిల్ మోటార్ తో గుద్దారు. మా కొడుకుని ఎందుకు గుద్దినావని, అడగడానికి పోయిన బైండ్ల నరసింహులు, తలపగలగొట్టారని, అడ్డుపోయిన చెల్లెలు తల్లిని కొట్టారని, నిందితుల పై అత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ కలుస్తామని అన్నారు. జిల్లాలో ఏదో ఒక ప్రాం తంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగు తున్నాయని. వాటిని అరిక ట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు స్టేషన్ బెయిల్ ఇవ్వడం వల్ల, బాధితులను భయపడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. చట్టంలో ఎక్కడా స్టేషన్‌లో ఇవ్వాలని లేదని, పోలీసులు బాధితులకు న్యాయం చేయ కుండా, నిందితులకు సహాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కంకర రాములు, జిల్లా నాయకులు మహేందర్, నరసింహ, టంక ర మేస్త్రి చెన్నయ్య, దాడికి గురైన, నరసింహ పల్లవి మణెమ్మ, విజయకుమార్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించారు.. గేట్లు మరిచారు..

- బిల్లు తీసుకొని ఉడాయించిన కాంట్రాక్టర్



నవతెలంగాణ- బాలానగర్

పాఠశాల ప్రహరీ నిర్మించాలని గ్రామ పెద్దలు పేరెంట్స్ కమిటీ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసు కువెళ్లగా తక్షణమే ప్రహరీ నిర్మిం చాలని ఆదేశిస్తే కాంట్రాక్టర్ ప్రహరీ నిర్మించారు. సగం వరకే గేట్లు పెట్ట కుండా బిల్లు తీసుకొని ఉడాయించిన సంఘటన ఉడిత్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో చోటు చేసుకుంది. టీ ఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముత్యాల గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో ప్రహరీ నిర్మించాలని రూ. 86 లక్షల నిధులు మంజూరు చేయగా కాంట్రాక్టర్ గేట్లు అమర్చకుండా ప్రహరీ పూర్తిచేయకుండా ఎంబీ రికార్డు చేసుకొని రాయించిన సంఘటన 2023 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వస తుల సమస్త ద్వారా ప్రహరీ కోసం నిధులు మంజూరు చేశారు. 2023 డిసెంబర్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో హడావిడీగా ప్రారంభించిన అప్పటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాటినుంచి నేటి వరకు గేట్లు అమర్చకుండా కలర్ వేయ కుండా బిల్లు ఎంపీ రికార్డు చేసుకొని రాయించారు. కాంట్రాక్టర్ పాఠశాల విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఉండటంతో అనేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్‌పై చర్య తీసుకొని గేట్లు అమర్చాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు తెలిపారు. పాఠశాల గుండా పశువులు , మేకలు, గొర్రెలు సంచరిస్తున్నాయని తెలిపారు.

మందకృష్ణను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మహమ్మదాబాద్ : పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్మశ్రీ మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో గురు వారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దానకారి సురేష్, అంబే ద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్, మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాజు, రాములు, బాబు, చరణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

2

వనపర్తి

శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

గ్రామాల అభివృద్ధిదే ప్రభుత్వ ధ్యేయం

• మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-పానగల్

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పానగల్ మండలంలోని గోప్లాపూర్, బుసిరెడ్డిపల్లి, చింతకుంట, కేతేపల్లి, మాందాపూర్ గ్రామాలకు నిర్మాణానికి ఎస్సీ కింద మూడు కోట్ల 60 లక్షల రూపాయలు సీసీ రోడ్లు. డ్రైనేజీల నిర్మాణాలకు మంజూరు కావడం జరిగింది. పనులను మంత్రి భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, డీసీసీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా శ్రీపాద్



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల ఎంపీడీవోగా శ్రీపాద గురువారం బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని పేర్కొన్నారు. అందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల సమావేశం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోనే మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకుల అక్షల పక్ష నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలింగ్ కేంద్రాల వివరాలు ఎంపీటీసీలల స్థానాలు మొదలగురించి అఖిలపక్ష నాయకులకు ఇన్చార్జి ఎంపీటీవో వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మొగిలి గంగాధర్ గౌడ్, పరమేష్, వెంకట నరసింహా రావు, ఖాజన్న, భారత రాష్ట్ర సమితి నుంచి రవికుమార్ యాదవ్, మాసన్న, రామకృష్ణ, గడ్డమీది శ్రీనివాసులు, భారతీయ జనతా పార్టీ నుంచి ఆనంద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన జన సమితి జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి నూతన కమిషనర్ వెంకటేశ్వర్లును తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఎ.ఖాదర్ పాషా గురువారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో 33 వార్డులలో అభివృద్ధి పనులు కుంటుపడకుండా చూడాలని వనపర్తిలో నీటి సమస్య డ్రైనేజీల సమస్యలు తలెత్తకుండా చూడాలని, పైపుల లీకేజీలు ఎక్కడున్న లైన్‌మెన్‌ల ద్వారా సమాచారం తెలుసుకొని నీరు వృధా పోకుండా కాపాడాలన్నారు. స్పందించిన కమిషనర్ వార్డులలో సందర్శించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుచుటకు తగు అభివృద్ధి చర్యలు తీసుకుంటానని, ఎక్కడ సమస్య ఎదురైనా వెంటనే సరి చేస్తామన్నారు. ఆయన వెంట మోచి సంఘం ప్రెసిడెంట్ ఏ.శంకర్ బాబు, మండల నాయకులు ఎండి.సమీ ఉన్నారు.

ఐఐటీ, జేఈఈ మెయిన్స్‌లో.. మాస్టర్ మైండ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - పెబ్బేరు

ఐఐటీ, జేఈఈ మెయిన్స్-2025లో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన ఐఐటీ, జేఈఈ మెయిన్స్-2025 లో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ ఒలంపియాడ్ విద్యార్థినీ, విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. ఎస్.వైష్ణవి 99.22 శాతం, వి.దీక్షిత్ రెడ్డి 93.706శాతం, ఎం.శ్రీశాంత్ 92.7శాతం ఇంతటి ఘన విజయానికి కారణమైన మా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, ప్రోత్సహించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి అభినందనలు తెలిపారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ అధ్యక్షతన, చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆంగ్లోపాధ్యాయులు సిద్ధిరవి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బి.వెంకటమ్మను, పాఠశాల భౌతికశాస్త్ర, ఏకైక మహిళా ఉపాధ్యాయిని పి.రుద్రమదేవిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు పండిత్ బి.గిరిరాజాచారి, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త, సంజీవయ్య వరదాచారి, మహమ్మద్ షఫీ, పీడీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని తొలగించాలని ఆందోళన



పానగల్ : మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన శ్రీనివాస చారి తన సొంత 576 సర్వే నెంబర్లు 8గుంటల భూమి ఉంటే ఆ భూమిలో ప్రభుత్వం క్రీడామైదాన్ని నిర్మించారని సంబంధిత పత్రాలతో అనేక సార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో గ్రామానికి విచారణ నిమిత్తం వచ్చి పరిసరాలను పరిశీలించారు. గ్రామస్తులు, బాధితులు క్రీడ మైదానం తొలగించకపోతే ఆత్మహత్యనే శరణ్యమని బాధితులు అధికారుల ముందు ఆందోళన వ్యక్తం చేశారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తుల సహకారం

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడంపల్లి గ్రామంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ ప్రజల ఆస్తుల రక్షణకు, దొంగతనాలు జరిగిన సందర్భంలో నేరస్తులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిప్పడంపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 14 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి గాను రూ.2,37,500 (రెండు లక్షల ముప్పై ఏడు వేల ఐదువందల రూపాయలు) చందాలు వసూలు చేసి సీసీ కెమెరాల టెక్నీషియన్ రాజేష్‌కు అందజేశారు. త్వరలోనే తిప్పడంపల్లి గ్రామంలో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బుచ్చన్న, అశోక్ సింగ్, హరినాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, ప్రహ్లాద్, ఆత్మకూరు పోలీస్ సిబ్బంది హరికృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మాది ఫామ్ హౌస్ ప్రభుత్వం కాదు..!

ప్రజా ప్రభుత్వం



• మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
• లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ - పెబ్బేరు

గత ప్రభుత్వంల ఫామ్ హౌస్ పాలన కాదని మాది ప్రజా ప్రభుత్వమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ కాలనీలో సీసీ డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కొత్త సూగూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. గత ముఖ్యమంత్రి



కేసీఆర్ పదేళ్ల ఫామ్ హౌస్ పాలన సాగించాలని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 14 నెలల నుంచి ఒక్కరోజు సెలవు లేకుండా అభివృద్ధి పనుల్లో బిజీగా ఉన్నారన్నారు. మొన్న పనీపాట లేని కేటీఆర్ కొడంగల్‌లో ధర్నా నిర్వహించి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేశారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు, తిన్నది అరగక ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ముగ్గురికి వనపర్తి నుంచి సవాల్ విసిరుతున్నానని, వారి పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్లలో గెలిచి చూపియాలన్నారు. వనపర్తిలో ఒక బిల్డింగు హైదరాబాదులో సెక్రటేరియట్ కట్టి అదే అభివృద్ధి అని భ్రమలో ఉన్నారని ఘాటుగా విమర్శించారు. మాది ఇందిరమ్మ రాజ్యంలో గల్లి నుంచి ఢిల్లీ దాకా అభివృద్ధి చేయాలనేదే మా లక్ష్యమన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఇందిరామరాజ్యంలో చేసి చూపిస్తున్నామన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల వరకు ఖాతాలో జమ చేశామని మిగతా వారికి కూడా తొందరలోనే ఖాతాలో జమ చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇలా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.10 కోట్లు, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5కోట్లతో, సీసీ రోడ్లు, డ్రైనేజీ, బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలో పూజా కార్యక్రమాలు చేశామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు.

లబ్ధిదారుల చెంతకే చెక్కుల పంపిణీ..

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులు పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాలకు సంబంధించిన దాదాపు 200 మంది లబ్దిదారులకు వారి గ్రామాల దగ్గరే చెక్కులు అందజేస్తున్నామన్నారు. కొత్త సూగూర్ దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఉమ్మడి మండలంలోని తాటిపాముల, కంచిరావుపల్లి, కంబాలపురం, నాగరాల, శ్రీరంగాపూర్, వెంకటాపూర్, జానంపేట, కొత్త సుగుర్, సుగుర్, భూన్యాధిపురం, రంగాపురం, పెంచికలపాడు, అయ్యవారిపల్లి, పాతపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారు. కార్యక్రమంలో వనపర్తి, పెబ్బేరు మార్కెట్ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, శ్రీహరి, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శివకుమార్, రాములు యాదవ్, వినయ్, డి.వెంకటేష్, శ్యాంసుందర్ గౌడ్, బాల గౌడ్, గంధం రాముడు, వేణుగోపాల్, లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేడియాలజిస్టును నియమించాలి

• ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ



నవతెలంగాణ-వనపర్తి రూరల్

మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును వెంటనే నియమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం నుంచి చేపట్టారు. రెండో రోజు గురువారం ప్రజా సంఘాల నాయకులు బాల్ రెడ్డి, ఎం.రాజు, సునీత, కృష్ణయ్య, మహేష్ మద్దతు తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీలకు స్కానింగ్ సెంటర్‌లో రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల అట్టడుగువర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణాల్లో పేదలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఎక్కువగా డబ్బులు ఉన్నందువల్ల చాలామంది పలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే రేడియాల జిస్టును నియమించాలని, చిన్నపిల్లలకు స్కానింగ్ చేసే యంత్రాలను నియమిం చాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అవసరమైనటు వంటి డాక్టర్స్‌ను, సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. గర్భిణీలకు, చిన్న పిల్లలకు అన్ని వసతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే రానున్న రోజులలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల, జిల్లా కోశాధికారి కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమా, శాంతమ్మ, రేణుక, జిల్లా నాయకురాలు పార్వతి, మనమ్మ, పద్మ, రజిత తదితరులున్నారు.



ముగిసిన పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గంలోని ఎంపిక చేసిన గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన పశు వైద్య శిబిరాలు గురువారం వనపర్తి మండలం పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో దిగ్విజయంగా ముగిసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఇప్పటికే వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రైతులకు ఉచిత మందులతో పాటు ఉచిత చికిత్సలు నిర్వహించామని, అంతరించిపోతున్న పశు సంవర్ధక శాఖను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో పశు సంతతి పెంచుకోవడానికి రైతుల అవగాహన కల్పిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నిరంతరం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం రైతు ప్రభుత్వంగా రైతుల కోసం పరితపిస్తూ పని చేస్తున్నాడన్నారు. ఒకపక్క మార్కెట్ యార్డ్‌కు ధాన్యాన్ని తరలిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరతోపాటు ఎలాంటి మోసాలకు పాల్పడకుండా కట్టి చర్యలు తీసుకుంటున్నామని, మార్కెట్ యార్డ్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు నష్టాలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వనపర్తి పశు సమర్ధక శాఖ జెయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శారద, గోపాల్ నాయక్, శాంతన్న వివిధ గ్రామాల ప్రజలు పెద్దగూడెం మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఆ గ్రామ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బీసీల విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

• బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-మదనాపురం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించే విషయంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో పెడతామని, శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిలపక్ష ప్రతినిధి బృందం డిల్లీకి వెళ్లి ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలిసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని, బీసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. సమగ్ర కుల సర్వేలో ఇప్పటివరకు పాల్గొనని ప్రజలకు మరోసారి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, గౌడ సంఘం మండల అధ్యక్షులు అక్కల మహదేవన్ గౌడ్, నాయకులు సంపత్ కుమార్, రాఘవేందర్, కృష్ణయ్య, సాయిబాబా, శ్రవణ్, బత్తుల జితేందర్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు రమేష్ పాల్గొన్నారు.

వాహనాలకు సంబంధించి తగిన పత్రాలు కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ - నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ రేవతి తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు గురువారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పక ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమో దు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. కారు అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైన కారు అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెనని, వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్లపై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

స్వర్ణకారులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ - వనపర్తి రూరల్

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వర్ణకారులకు, చేతివృత్తుల వారికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుడిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల స్వర్ణకారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ఫోన్ కాల్స్, వాట్సాప్, లింకులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ పలు నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు రోజువారీగా వాడే మొబైల్స్‌లో, లాప్టాప్‌ల ద్వారా మన డేటాని హ్యాక్ చేసి పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి దయచేసి డైజేషన్ ఫౌండేషన్, గూగుల్ సహకారంతో అవగాహన నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బ్రహ్మచారి, వనిత జ్యోతి, ఎకే.కమర్ రహమాన్, స్వర్ణకారుల సంఘల ప్రతినిధులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

'పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతాం'

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతామని, విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరచాలని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతువు ధర్మతేజ, మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్ అన్నారు. మండల పరిధిలోని కొండూరు గ్రామంలోని జిల్లా మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఆధ్వర్యంలో గురువారం ఆయా పాఠశాలల సముదాయంలో విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి రిపోర్టు కార్డులు అందింజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్లపల్లి నాగరాజు, భాస్కర్ గ్రామ నాయకులు పలుస రవి గౌడ్, నల్ల బోతుల కురుమయ్య, డీలర్ కురుమయ్య, జేసీబీ రాము, ల్యాబ్ టెక్నీషియన్స్ అపోలో రాజశేఖర్, అశోక్, మహేష్, రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రకుంట, ఊర చెరువులకు పారిన కేఎల్ఐ నీళ్లు

నవతెలంగాణ-బిజినేపల్లి

మార్కండేయ పంప్ హౌజ్ మోటర్ల ద్వారా ఎర్రకుంట, ఊర చెరువులకు కేఎల్ఐ నీటితో నింపి ఆయకట్టు రైతులకు మేలు చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లోనే గురువారం నీళ్లు పారించడాని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన అధికారులు పనులు పూర్తి చేసి నీటి పారించినందుకు శాయిన్‌పల్లి మాజీ సర్పంచ్ అవంతి శంకర్, పీఏసీఎస్ డైరెక్టర్ దీప్లానాయక్, వసరాంతాండ, గంగారం గ్రామాల రైతులు, ప్రజలు శివ, కురుమయ్య, లక్ష్మి నారాయణ, సూరి, నిరంజన్, రాములు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం'

బిజినేపల్లి : రైతులకు రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ పుష్పవతి అన్నారు. గురువారం కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంతీయ వ్యవసాయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం ఏరువాక కృషి విజ్ఞానకేంద్రం పాలెం తాండూరు పరిశోధన కేంద్రం వారు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులు వ్యవసాయ పరిశోధన కేంద్రం రాజేంద్రనగర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జయశంకర్, యూనివర్సిటీ హెడ్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ పాలెం డాక్టర్. ప్రభాకర్ రెడ్డి, పరిశోధన శాఖ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకర్స్ పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం ఫిబ్రవరి 14, 2025 www.navatelangana.com

నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్‌లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కారాదని, అందుకు పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను నాణ్యతతో కూడిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని ఆదేశించారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన దగ్గర మరమ్మత్తులు పూర్తి చేసేందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని 20 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యకు నష్టపరిహారం

నవతెలంగాణ-అచ్చంపేట

ఎలుగుబంటి దాడిలో గాయపడిన వ్యక్తికి అటవీశాఖ అధికారులు రూ.4 లక్షల చెక్కు రూపంలో నష్టపరిహారం అందించారు. పదర మండలం మద్దిమడుగు రేంజ్ పరిధిలో 3 నెలల క్రితం నల్గొండ జిల్లా కాశరాజ పల్లికి చెందిన అంజయ్య ఎలుగుబంటి దానికి గురయ్యారు. జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి ఆదేశాల మేరకు అటవీ శాఖ అధికారులు గురువారం బాధితుని ఇంటికి వెళ్లి రూ.4లక్షల నష్టపరిహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహేందర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గీత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గణేష్ ఉన్నారు.

అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పూర్తి చేయాలి

- ప్రోగ్రాం అధికారి కృష్ణమోహన్

నవతెలంగాణ-బల్మూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పూర్తి చేయాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్ వైద్య సిబ్బందికి సూచించారు. సంబంధిత అసంక్రమిత వ్యాధులపై ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సిబ్బంది ఈ వ్యాధికి సంబంధించిన అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ముఖ్యంగా ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్లను సమీక్ష చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెలాఖరులోగా 30ఏళ్లు పైబడిన అందరికీ కూడా అసంక్రమిత వ్యాధుల గురించి స్క్రీనింగ్ పూర్తి చేయాలని సూచించారు. ప్రజలలో మానసిక రుగ్మతల గురించి టెలిమానస్ నెంబర్ 14416 కాల్ చేసి వారి రుగ్మతలు తొలగించుకునే విధంగా వివరించాలన్నారు. కార్యక్ర మంలో వైద్యాధికారి కల్పన, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ విజయ్ కుమార్, మల్లేష్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, సూపర్వైజర్ ఉమా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల దినోత్సవం

నవతెలంగాణ-అచ్చంపేట

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్‌లో గురువారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె జన్మదినోత్సవాన్ని ఆంగ్ల దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంగ్ల పదాలపై పరీక్ష నిర్వహించారు. తరగతుల వారీగా ప్రతిభ గల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఆంగ్ల ఉపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, బలరాం, తుకారాం, సూర్యనారాయణ, రవి ఉన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-తాడూర్

ఉదయం 8గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత తాడూరు మండల పరిధిలోని ఐతోల్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో శిరీష వాడ ఐతోల్ బలాన్‌పల్లి అంతారం ఎట్టిదర్‌పల్లి లచ్చిరాం తండా గ్రామాలలో పవర్ ట్రాన్సారం బిగింపు కొరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన తహసీల్దార్‌గా జి.విజయ సింహ

పెంట్లవెల్లి : పెంట్లవెల్లి నూతన తహసిల్దారుగా జి.విజయ్ సింహ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వర్తించనాని వారు తెలిపారు. పెంట్లవెల్లి తహశీల్దార్‌గా ఉన్న ఎస్.జయంతి అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయానికి ఏఓ బదిలీ అయ్యారు.

సాంబార్, వడలో బొద్దింకలొస్తున్నయ్ జాగ్రత

నవతెలంగాణ-కల్వకుర్తి



పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో ఉన్న శ్రీ సుప్రభాత ఉడిపి హోటల్‌లో కల్వకుర్తి పట్టణవాసులు టిఫిన్ చేస్తున్నారా అయితే జాగ్రత్త. ఈ హోటల్ ప్రత్యేకతలు అపరిశుభ్రత. ఇక్కడ టిఫిన్ చేసినవారికి చనిపోయిన బొద్దింకలు దర్శనమవుతాయి. గురువారం సుమారు 11గంటలకు టిఫిన్ చేయడానికి కస్టమర్ వెళ్లగా సాంబార్, వడ ఆర్డర్ చేయగా శ్రీ సుప్రభాత హోటల్‌లో సాంబార్, వడలో బుద్దింక దర్శనమైంది. ఇదేంటని నిలదీస్తే అప్పుడప్పుడు బొద్దింకలు, ఈగలు వస్తుంటాయి. తప్పు జరిగింది క్షమించండని హోటల్ యజమాని కస్టమర్లకు సమాధానం చెబుతున్నాడు. శ్రీ సుప్రభాత ఉడిపి హోటల్‌లో బొద్దింకలు, ఈగలు, రావడం ఇదేమి కొత్త కాదని ఇంతకుముందు కూడా ఈ విధంగా చాలా వచ్చాయని కల్వకుర్తి పట్టణవాసులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ పురుగులు ఉన్న టిఫిన్‌ను తిన్నవారికి ప్రాణహాని జరగకముందే ఈ హోటల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ప్రజలు కోరుతున్నారు.

చేయూతనిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్

ఊరుకొండ : అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనందిస్తుందని, ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడుతుందని కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ అన్నారు. గురువారం మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన చింతల విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెంటనే స్పందించి 15 రోజుల క్రితం రూ.2.50 లక్షలు, గురువారం రూ.2.50 లక్షలు మొత్తం రూ.5లక్షల ఎల్‌ఓసిని స్థానిక నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కైసర్, నాయకులు వహీద్, మనోహర్ రెడ్డి, చాంద్ పాషా, మ్యాకల శ్రీనివాసులు, డా.రాజేష్, బూర్గుపల్లి రవీందర్ సాగర్, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చేన్నపరావుపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల సీపీఐ(ఎం) కార్యదర్శి దశరథం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేయాలని, గ్రామ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. అలాగే పార్టీ సభ్యత్వం, రెన్యువల్ చేయడం ఆయన గ్రామ శాఖకు సూచించారు. సమావేశంలో శాఖ కార్యదర్శి మద్దిలేటి, సుధాకర్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట



పదర మండలం మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామిని గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భాగంగా ఈ తెల్లవారుజామున నల్లమలలో కొలువైన శ్రీ పబ్బతి అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు దేవస్థానం దేవస్థాన పాలకమండలి సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తీసుకున్నది ఒకరు.. నడిపేది ఇంకొకరు..!

- అక్రమాలకు అడ్డా..! ఎమ్మార్వో కార్యాలయం ప్రధాన రోడ్డు పక్కనే ఏబీఎన్ మీ సేవ దుస్థితి
- పట్టించుకోని సంబంధిత పర్యవేక్షణ శాఖ అధికారులు
- ఓవైపు లెక్చరర్ ఉద్యోగం.. మరోవైపు నడవని మీసేవ..!
- పేరుకే మూడు మీ సేవలు.. పనిచేసేవి రెండు మాత్రమే ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో మూడు మీ సేవలు ప్రభుత్వ రికార్డులు నమోదు అయ్యాయి. కానీ రెండు మాత్రమే ప్రజలకు సేవలందిస్తున్నాయి. మిగతా మీసేవ ఏబీఎన్ ఎప్పుడు మూసి ఉంటుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మీసేవ పొందిన వ్యక్తి ఓ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటప్పుడు తను వేరే పని చేసుకుంటూ మీ సేవను మూసి ఉంచడంపై తీవ్ర చర్చలు కొనసాగుతున్నాయి. ఎవరైనా నిరుద్యోగులు రెగ్యులర్‌గా తీసే వ్యక్తులు నడిపిస్తే ప్రజలకు సేవతో పాటు వారికి ఉపాధి కూడా లభిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ఎక్కడైతే మొదటగా నమోదు చేస్తాము. షాపు సైజు షాపు పేరు, తదితర వివరాలు రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి సమర్పించారు. కానీ దానికి విరుద్ధంగా మీసేవ కేంద్రాన్ని వేరే వ్యక్తులకు రేకుల డబ్బాలో లీజుకు నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే అధికారులు చర్యలు చేపట్టి అతని ఆ మీసేవ లాగిన్ ఐడిని బ్లాక్ చేసి బ్లాక్లిస్టులో పెట్టి కొత్త మీ సేవకు నోటిఫికేషన్ అందించాలని మండలంలో ఉన్న నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు కూడా అధికారికంగా ఓపెన్ చేసి మళ్లీ ఆ సేవలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే కోణంలో పర్యవేక్షణ కరువైందని, అందుకే ఆ షాప్ ఎప్పుడు మూసి ఉంటుందని ప్రజలు మండిపడుతున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు నిద్రావస్థలో ఉండబట్టే ప్రతి వ్యవస్థలో ఆడిందే ఆట.. పాడిందే పాటగా కొనసాగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు వేగంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో పదేళ్ల క్రితం ఏర్పాటైన 'మీసేవ' కేంద్రాలు పక్కదారి పడుతున్నాయి. కొందరు వీటిని అద్దెకు ఇచ్చేయగా, ఇంకొందరు నిబంధనలకు విరుద్ధంగా అమ్మేసుకున్నారు. ఇలా చేతులు మారి.. చివరికి దళారుల చేతుల్లోకి చేరాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆపరేటర్ కోసం తీసుకున్న 'డిజిటల్ కీ'ని అమ్మేసుకుంటున్న వారూ ఉన్నారు. అలా వాటిని పొందిన వారు రూ.45 ఖర్చయ్యే ధ్రువపత్రాలకు రూ.వందలు, రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు.

మార్చిలో తిరిగి మీ సేవను ప్రారంభిస్తా..

అప్పుడప్పుడు తెరుస్తున్న మీసేవలో లాభాలు లేకపోవడంతో నేను ప్రవేట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇప్పుడు నేను విధులకు వెళ్లకుండా మానేస్తే చదువుకునే పిల్లలకు ఇబ్బంది అవుతుంది. మార్చ్‌లో తిరిగి మీ సేవను ప్రారంభిస్తా.

- నాగరాజు, ఏబీఎన్ మీసేవ యజమాని.

అధికారం లేకపోయినా..

ఓ వ్యక్తికి మీ సేవ కేంద్రం మంజూరైన పక్షంలో అతని పేరుతో అడ్మిన్ లాగిన్ కేటాయిస్తారు. గతంలో బయోమెట్రిక్ (వేలిముద్రతో) లాగిన్ కావాల్సి ఉండేది. తర్వాత దాన్ని ఓటీపీ విధానంలోకి తీసుకొచ్చారు. దీంతో రిజిస్టర్డ్ ఫోన్ నంబరు ఉన్న ఎవరైనా లాగిన్ అయ్యే వీలు కలిగింది. అక్రమాలకు ఇక్కడే బీజం పడింది. కేంద్రాలను అద్దెకిచ్చిన, అమ్మేసుకున్న వ్యక్తుల నుంచి సిమ్‌కార్డులు తీసుకుని కొత్త వారు అధికారికంగా లాగిన్ అవుతున్నారు. నెలకు రూ.500 లావాదేవీలు, ధ్రువపత్రాలకంటే ఎక్కువగా జారీచేస్తుంటే ఆపరేటర్ లాగిన్ కేటాయిస్తారు. ఇలా లాగిన్‌లు తీసుకున్న కొందరు వాటిని వేరొకరికి విక్రయిస్తున్నారు.

మీ సేవలు నిబంధనల ప్రకారం ఉండాలి..



మీ సేవ కేంద్రాలు మండల కేంద్రంలో మూడు కొన సాగుతున్నాయి. ఎక్కడైతే అలాట్‌మెంట్ అయిందో అక్కడే నిర్వహించాలి. మీ సేవలు నిబంధనల ప్రకారం ఉండాలి. అధిక ధరలు, నిబంధనలకు విరుద్ధంగా మీ సేవలు నిర్వ హిస్తే చర్యలు తీసుకుంటాం.

- ప్రమీల, తహసీల్దార్, ఉప్పునుంతల.

దీర్ఘకాలిక రుణాల వన్ టైం సెటిల్‌మెంట్ పొడిగించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాథమిక సహకార సంఘాలలో రైతులు తీసుకున్న దీర్ఘకాల రుణాల చెల్లింపు వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశం ఫిబ్రవరి 15వ తేదీతో ముగుస్తుంది. ఈ అవకాశం ఫిబ్రవరి ఆఖరి వరకు పొడిగించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు అధికారులకు సూచించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత 15, 20, 30ఏళ్లుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రైతాంగం పంట పెట్టుబడి కోసం వ్యవసాయ అభివృద్ధి కోసం బోర్లు బావులు తవ్వకాల కోసం తీసుకున్నటువంటి దీర్ఘకాల రుణాలు చెల్లించలేకపోయారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు, వరదలు, అలాగే పంటలు పండక, సరైన గిట్టుబాటు ధరలు అందక రైతాంగం అప్పులు చెల్లించకపోయారని, ప్రస్తుతం జిల్లా సహకార బ్యాంకు అధికారులు జనవరి 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు దీర్ఘకాలిక రుణాలు వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశం కల్పించారనీ ఈ అవకాశం రైతాంగంలోకి విస్తృతంగా ప్రచారం కాలేకపోవడంతో రైతులు రుణాలు చెల్లించలేదని ఫిబ్రవరి చివరి వరకు అవకాశం కల్పించి ప్రతి సింగల్ విండో పరిధిలో రుణాలు బాకీ పడిన రైతులకు అవగాహన కల్పిస్తే రైతులు అప్పులు చెల్లించేందుకు సుముఖత చూపిస్తారని, ఇప్పటికైనా నాగర్‌కర్నూల్ జిల్లా అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాథమిక సహకార సంఘాల అధికారులు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించి అప్పులు చెల్లించే విధంగా కృషి చేయాలని తెలంగాణ రైతు సంఘం కూడా రైతాంగానికి అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

సీనియర్ మేట్ల సమస్యలను పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, మొల్ల చింతలపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం పన్నెండు మందితో నూతన కమిటీ ఎన్నిక, ఈ కమిటీ సమావేశం ఎం.బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షులు ఎం.బాలయ్య, ప్రధాన కార్యదర్శి ఐలేని, వెంకటస్వామి, ఉపాధ్యక్షులు చౌడయ్య, అలీ పాష సహాయ కార్యదర్శి బాలరాజు, సభ్యులు ఎం.మహేష్, ఎం.గిరి, ఎం.రాజు, అర్జునయ్య, జి.శ్రీకాంత్, పుల్లయ్య, ఏ.రాఘవేంద్ర. ఈ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ హాజరయ్యారు. అనంతరం సీనియర్ మేట్ల సమస్యలను పరిష్కరించాలని బస్టాండ్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలను ఉపాధి పనులకు తీసుకువెళ్లి పనుల దగ్గర కొలతలు వేసి కూలీలతో పాటు సీనియర్ మేట్లు కూడా పనులు చేయడం జరుగుతుందన్నారు. కాగా కూలీలతోపాటు 100రోజుల మస్టర్‌లో వారిని గుర్తిస్తున్నారు. తప్ప వారికి ఎలాంటి ప్రత్యేకమైన వేతనాలు ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నా గాని వారికి ఎలాంటి ప్రత్యేక పారితోషకం లేదన్నారు. కాబట్టి ఫీల్డ్ అసిస్టెంట్లతోపాటుగా సీనియర్ మేట్లకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా చరవాణిలో రీఛార్జ్ డబ్బులు కూడా ప్రభుత్వమే భరించాలన్నారు. అలాగే సీనియర్ మేట్ల సమస్యలను ఈ ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయన్నారు. సీనియర్ మేట్ల సమస్యలను పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కోళ్ల పెంపకదారులు బర్డ్ ఫ్లూ వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలి

- పౌల్ట్రీ ఫారంలో పనిచేసే వారు మాస్కులు ధరించాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న కోళ్ల పెంపకదారులు బర్డ్ ఫ్లూ వ్యాధి పై అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య అధికారులు ఉదయ్ కుమార్ రెడ్డి, శ్రావణి పౌల్ట్రీ ఫారంలను సందర్శించి యజమానులకు అవగాహన కల్పించారు. గురువారం ఆర్సితాండ, మారేపల్లి, బుద్ధసముద్రం కాలనీ, పుల్లగిరి, గ్రామాలలో ఉన్న ఫారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు వ్యాధి లక్షణాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి తెలిపారు. చనిపోయిన పక్షులను లోతైన గొయ్యి తవ్వి సున్నం, మట్టితో కప్పడం ద్వారా వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. ఇతరుల పౌల్ట్రీ ఫార్మ్‌లను సందర్శించవద్దని బయట వ్యక్తులను కూడా వారి ఫారాలను సందర్శించడానికి అనుమతించవద్దని రైతులకు తెలిపారు. అలాగే సబ్బుతో చేతులు కడుక్కోవడం పౌల్ట్రీ ఫారంలో పనిచేసే వ్యక్తులు తప్పనిసరిగా మాస్కులు ధరించడం వంటి అలవాట్లను చేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు అసాధారణ మరణాలు ఈ జిల్లాలో ఏమీ లేవు అని బర్డ్ ఫ్లూ వ్యాధి గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. పౌల్ట్రీ ఫారంలో ఉన్న కోళ్ల లేదా అడవి పక్షులు ఏవైనా అసాధారణ మరణాలు సంభవిస్తే తప్పకుండా మా దృష్టికి తీసుకు రావాలని యజమానులకు తెలిపారు. మండలంలో బర్డ్ ఫ్లూ వ్యాధి కేసులు నమోదు కాలేదని గత వారం రోజుల నుంచి వివిధ గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

మానవాళికి ఆరోగ్యమే మహాభాగ్యం : తహసీల్దార్



నవతెలంగాణ - ఊరుకొండ

మానవాళి మనుగడలో పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆహారం.. పౌష్టికాహారం.. ముఖ్య భూమిక పోశిస్తున్నాయని.. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి అందుకు అనుగుణంగా నడుచుకోవాలని తహసిల్దార్ రామ్ కోటి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోష్ణాహారం.. ఆరోగ్యం.. పారిశుధ్యంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం.. వ్యక్తిగత పరిశుభ్రత.. పరిసరాల పరిశుభ్రత.. పారిశుద్ధ్యం కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణలో గ్రామ సంఘం అధ్యక్షురాల్లకు, వివోఏలకు, ఆరోగ్య సబ్ కమిటీ సభ్యురాళ్లకు పౌష్టికాహారం ఆరోగ్యం పారిశుద్ధ్యం కార్యక్రమాలపైన శిక్షణ నిర్వహించారు. ఆటపాటల ద్వారా, ప్లే కార్డుల ద్వారా.. ఆరోగ్యానికి సంబంధించిన శిక్షణ నిర్వహించారు. ముందు ముందు రాబోవు రోజుల్లో గ్రామ సంఘ సమావేశంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్వీయ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణపైన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమిత్రమ్మ, ఏపీఎం సంతోష్, సీసీలు సునీల్ కుమార్, ప్రభాకర్, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశా కార్యకర్త ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు ఆటల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి : మంత్రి జూపల్లి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్య పట్ల, ఆటల పట్ల ఆసక్తిని పెంచుకొని నిరంతర కృషి చేయాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధి లోని దేవుల్ తిర్మలాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సహాయ సహకా రంతో మండల, జాతీయస్థాయి ఆటల పోటీలను గత మూడు రోజులుగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందిన కల్వకోల్ జట్టుకు, ద్వితీయ బహుమతి గెలుపొందిన గంట్రావుపల్లి జట్టుకు కబడ్డీ ఆటలో మొదటి బహుమతి గెలు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం మిషన్ జట్టుకు, ద్వితీయ బహుమతి గెలుపొందిన కాసాని అకాడమీ హైదరాబాద్ జట్టుకు, తృతీయ బహుమతి కంచిరావుపల్లి జట్టుకు, అచ్చంపేట నియోజకవర్గం లోని దోమల పెంట చెట్టుకు నగదుతో పాటు షీల్డ్‌ల ను అందజేశారు. కార్యక్రమంలో నైనపల్లిమైసమ్మ చైర్మన్ బి.శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటే శ్వర రావు, పెద్దకొత్తపల్లి మాజీ సింగల్ విండో చైర్మన్ డి.బాలస్వామి, కొత్తపేట మాజీ సొసైటీ చైర్మన్ గోపాలరావు, దేవుల్‌తిరుమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వి.సత్యం, గంట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ సర్పంచ్ కుర్మయ్య, మాజీ ఎంపీటీసీలు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరు గు రాజు, చెన్నపురావుపల్లె వెంకటస్వామి, మరికల్ కాంగ్రెస్ యువ నాయకులు, కవి గాయకులు డాక్టర్ చంద్రశేఖర్, ముష్టిపల్లి శ్రీనివాస్‌లు, నక్కలపల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, కాంగ్రెస్ యువ నాయకులు వెన్నచర్ల గ్రామ బై రాముడు, జంగం పెద్ద నాగరాజు, ముచ్చపోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పునుంతల

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్)-2025 నూతన క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల నాయకులు చింతల నాగరాజు, ఉప్పరి ఎల్లాస్వామి, కుందేటి వెంకటయ్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఇండ్లు కోల్పోయిన బాధితుల రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని చారగొండలో మూడు రోజుల నుంచి ఇండ్లు కోల్పోయిన బాధ్యులు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఇండ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని, ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించి కొత్తగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రూ.50లక్షల వరకు పరిహారం పెంచాలని, ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.బాలస్వామి, మీడియా ఇన్‌చార్జి నల్ల కిరణ్, జిల్లా అలివేల, సండూరు చిట్టెమ్మ, చంద్రకళ, గ్యార లాలమ్మ సుమతమ్మ, గుండె వెంకటమ్మ, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తాడూర్

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరి చిన్నయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎంజీఆర్ ట్రస్ట్ అధినేత, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గురువారం కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మాసన్న, పర్వతాలు, బాలకృష్ణ, యార ప్రసాద్, రాజు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ప్రమాద కవరేజ్‌తో సురక్షితంగా ఉండండి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

సమగ్ర ప్రమాద కవరేజ్‌తో జీవితం యొక్క అనుచిత స్థితుల నుంచి సురక్షితంగా ఉండేందుకు పాలసీలు చేసుకోవాలని ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ నాగర్‌కర్నూల్ మేనేజర్ పి.యశస్విని ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో కార్మికులకు యాక్సిడెంట్ వల్ల మరణం, శాశ్వత పూర్తి వైకల్యం ఆస్పత్రి నగదు శాశ్వత పాక్షిక పవన్ యాక్సిడెంట్ కారణంగా వైద్య ఖర్చులు కీలకమైన కవరేజీల గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్మికులతో పాలసీలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్ల నుంచి 65ఏళ్ల వారు పాలసీ కోసం మీ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌ను సంప్రదించాలని తెలిపారు. అవసరమైన సమయాలలో ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా నిర్ధారించడానికి మేము ఉన్నామని ప్రమాదంలో మరణం, అలాగే వైకల్యం నుండి రక్షించడానికి రూపొందించబడిన పాలసీలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు శ్రీధర్ రెడ్డి, రవి, జగదీష్, గోపికృష్ణ, ధనరాజ్, రాములు తదితరులున్నారు.

'తెలంగాణ ఆస్పత్రుల ముట్టడి రద్దు'

నవతెలంగాణ-తాడూర్

టీవీవీపీ ఆస్పత్రుల కాంట్రాక్ట్ కార్మికుల బడ్జెట్ రిలీజ్ అయినందున 19న నిర్వహించే ముట్టడి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల జీతాలకై విడుదల కావలసిన ఏడు నెలల ప్రభుత్వ నిధులు విడుదల కానందుకు కార్మికులకు జీతాలు పెండింగ్‌లో ఉన్నందువలన ఈనెల 19న కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్ ఫిబ్రవరి 10న నోటీసు అందజేయడం జరిగింది. నేడు తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల కార్మికుల జీతాలకై ఆరు నెలల బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ.7కోట్ల 78 లక్షల 545 బడ్జెట్ విడుదల చేసినందువలన ఈనెల 19న చేపట్టిన కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.యూసుఫ్, ఎం.నరసింహ ఆదేశాల మేరకు ముట్టడి విరమిస్తున్నట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళ

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగులలో ఈనెల 20న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి తెలిపారు. ఐక్యూ ఏసీ, టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో వివిధ కంపెనిల వారు మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ జాబ్ మేళకు 10వ తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన వారు, డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అందరూ ఈ జాబ్ మేళలో పాల్గొనవచ్చన్నారు. మెగా జాబ్ మేళలో పాల్గొనే మెగా కంపెనీలు టెక్ మహేంద్ర, జెన్ పాక్ట్, విప్రో, వీఎల్ఆర్ పర్టిలైజర్స్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, ఏపీఎస్ స్కిల్ అకాడమీ, హెచ్ఎస్‌బీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, 2050 హెల్త్ కేర్, జీనియస్ కన్సల్టెన్సీ మొదలైన కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. కలశాలకు ఇంటర్వ్యూకు వచ్చేవారు పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మార్క్స్ మెమో, డిగ్రీ చివరి సంవత్సరం వారు ఐదో సెమిస్టర్ మార్క్స్ మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్, 5 పాస్ పోర్ట్ ఫైజ్ ఫోటోస్, 5 సెట్స్ రెస్యూమ్స్ కాపీలు తీసుకొని కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. ఉద్యోగ అర్హత కలిగినవారికి జీతం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు ఉంటుందని తెలిపారు. వివరాలకు ఈ క్రింది నెంబర్లును సంప్రదించగలరని తెలిపారు. 7075055878, 81886064771, 9010604235.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | www.navatelangana.com

బేటి బచావో.. బేటి పడావో..

ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో ప్రచార రథాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో బాల్య వివాహాల నిర్మూలన, లింగ సమానత్వం, బాలిక విద్యపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. భేటీ బచావో బేటి పడావో పథకం 10 సంవత్సరాల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో బాలికల సంక్షేమానికి బాలికల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు గ్రామస్థాయిలో ప్రచారం చేయడానికి సంస్కృతిక కళా కారులుచే నాటికలు చైతన్య గీతాలతో ప్రచారం చేయనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జయ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయ,సీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ శ్రీలత, డీసీపీఓ తిరుపతయ్య, సఖి సెంటర్ అడ్మిన్ క్రాంతి రేఖ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింలు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నర్సింలు, విజయకుమార్, కవిత, కరిష్మా, అశ్విని, సాయి, నరసింహ చారి, వెంకట్ లక్ష్మి, కాంత్ జన రంజని కల్చరల్ అసోసియేషన్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు విద్యతో పాటు, నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(గర్ల్స్) ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో పరిస్థితులను సమీక్షించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీ విధానాన్ని నిశితంగా పరిశీలించి, విద్యార్థులకు పోషకా హారంతో కూడిన భోజనం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, పరిశుభ్రత విష యంలో ఎప్పుడూ శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, వారు ఏ విధంగా చదువుతున్నారు. ఏయే సబ్జెక్టులపై ఆసక్తి చూపుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరిచే విధంగా వారికి ఉత్తమ విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొంటూ, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా చదువు, విలువలు, క్రమ శిక్షణ కలిగి ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గురుకుల కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధిలోనీ ఎక్లాస్ పూర్ గ్రామంలో వెలిసిన తిమ్మప్ప జాతర సందర్భంగా డిఎస్పి ఎన్.లింగయ్య గురువారం ఎక్లాస్ పూర్ తిమ్మప్ప స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూలైన్స్ వద్ద బందోబస్తు నిర్వహించాలని సూచించారు. జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియ మించాలని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లకు సూచించారు. మహిళలపై వేధింపులు జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైన వేధింపులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు.

బ్యాంకు సేవలపై అవగాహన



నవతెలంగాణ - గట్టు

సమాజంలోని ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలపై తప్పని సరిగా అవగాహన పెంచుకోవాలని కౌన్సిలర్ అనుష కోరారు. గురువారం గొర్లఖాన్‌దొడ్డి సోసైటి ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను నిర్వహించే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బ్యాంకుల్లో నగదు డిపాజిట్లు చేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. బ్యాంకులు అందించే బీమా సౌకర్యాలను పీఎం ఎస్బిఐ , పీఎం జె జె బీ వై ఏపీ వై తప్పని సరిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. 1930 పై పూర్తి అవగాహన ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రకాష్ ,శివకృష్ణ, మినీ బ్యాంక్ సురేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని గుడ్డెందొడ్డి,, గ్రామాల్లో పలు వివాహ శుభకార్యాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,మల్దకల్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్ నాయకులు మల్దకల్, భూపతి నాయుడు వెంకటేష్ ,అమరేష్, బీసన్నసర్వేశ్, నాగేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

- ఎస్పీ టీ . శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ సిబ్బందికి పదోన్నతి ఉత్సాహంతో పాటు విధులలో బాధ్యత పెంచుతుందని ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా 1999 బ్యాచ్ కు చెందిన ముగ్గురు కానిస్టేబుల్స్ అధికారులు ఏ .రేఖ రెడ్డి, మస్తాన్ , యాకూబ్ హుస్సేన్‌లు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం ఎస్పీ టీ . శ్రీనివాస రావుని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికీ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు వారి విధులలో మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి, బాధ్యత తో పని చేసి ప్రజల మన్ననలు పొందితే పోలీస్ శాఖలో ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.

భూ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- బలవంతపు భూసేకరణ ఆపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ బాధితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి , సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు బాల్‌రామ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బాపూర్, తిప్రస్ పల్లి గ్రామ రైతులతో సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడి వివరాలను అడిగి తెలుస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంకు ప్రభుత్వం సేకరిస్తున్న భూ సేకరణను చట్టబద్ధంగా సేకరించాలని రైతులకు నోటీసులు అందించి గ్రామ సభలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పొలాల్లో అధికారులు దౌర్జన్యంగా పెట్టిన హద్దులను పరిశీలించారు. పంప్ హౌస్ ,సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ఒకే దగ్గర 126 ఎకరాలు సారవంతమైన వ్యవసాయ భూమిని సన్న చిన్నకారు రైతుల నుండి అధికారు బలవంతంగా భూమి సేకరించెందుకు సర్వే చేసి హద్దులు పెట్టడం దారుణమని విమర్శించారు. 1 ఎకరం 2 ఎకరముల భూమి ఉన్న ఎస్సీ బీసీ రైతులే అధికంగా ఉన్నారన్నారు.పక్కనే 30 ఎకరములకు పైగా ఉన్న పెద్దోళ్ల భూమి జోలికి పోవడం లేదన్నారు. పెద్దోళ్లను వదిలి పేదోళ్లను బలి చేయవద్దన్నారు. కుట్ర పూరీతంగా అతి తక్కువ భూమి ఉండి అదే జీవన ఆధారంగా ఉన్న రైతులను బలి చేయొద్దన్నారు. 2013 భూ సేకరన చట్టం ప్రకారం ప్రభుత్వం చట్టబద్ధంగా భూసేకరణ చేయాలని అన్నారు. లేనిపక్షంలో భూ బాధితుల పక్షాన నిలబడి సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందని హెచ్చరించారు. సీపీఐ(ఎం) బృందం పర్యటనలో నాయకులు శంకర్ భాపూర్ , తిప్ర స్ పల్లి గ్రామాల భూ బాధితుల వద్ద వెంకటయ్య, బుగ్గప, హన్మం తు, నర్సిములు, వెంకటరెడ్డి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు తెలిపారు. గురువారం పేట జిల్లా మద్దూర్ మండలం, నిడ్జింత గ్రామంలోని జెడ్ పి హెచ్ స్ పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసుల సెల్ నం. 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్పా ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ ఫోన్ లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని, కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ళు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఓటీఎస్‌ను సద్వినియం చేసుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

దీర్ఘ కాలిక అప్పులు తీసుకున్న రైతులు ఓ టీ ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ సహకారంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (మక్తల్) లో దీర్ఘకాల రుణాలు తీసుకున్న రైతులు వన్ టైం సాటిలైట్ కింద (ఓ టీ ఎస్) కింద 13 మంది రైతులు సద్వినియం చేసుకుననట్లు పేర్కొన్నారు . మిగతా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఏక కాల రుణ పరిష్కార పథకం ఓటీఎస్ ఈ నెల 15 తేదీ వరకు అవకాశం ఉందని వీటిని మిగతా దీర్ఘకాల అప్పులు తీసుకున్న రైతులు ఈ అవకాశానికి సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి హుస్సేన్ , సిబ్బంది మహమూద్ , విద్యాసాగర్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాపడిపూజలో ఎమ్మెల్యే దంపతులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి, కుమారుడు సాయి సాకేత్ రెడ్డి ఏర్పాటు చేసిన రుద్రహోమం, రుద్రాభిషేకం, మండపం పూజ, మహాపడ పూజను జిల్లా కృంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు శివపార్వతుల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివ మహాపడిపూజ నిర్వహించడం చాలా ఆనం దంగా ఉందన్నారు. గద్వాల నియోజకవర్గం సుభిక్షంగా ఉంది అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలని వర్షాలు సకాలంలో కురిసి రైతులు పాడి పంటలతో కళకళలాడాలని, ఎలాంటి చీడపీడలు దరిచేర కుండా మహా దేవుణ్ణి కొలవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే హోమం, పడిపూజా శివ స్వాములు, శివ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. శివ స్వాములు, శివ భక్తులు భక్తిశ్రద్ధలతో ఏక నామస్మరణతో పూజలు నిర్వహించినందుకు స్వాములందరికి హృదయ పూర్వక ధన్యవాదాలని, ఆ ఈశ్వరుని ఆశీస్సులతో గద్వాల సుభిక్షంగా వెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రంలో శివ స్వాములు, శివ భక్తులు, గద్వాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లను అరికట్టాలి

- సీపీఐ (ఎంఎల్), పీడీఎస్‌యూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో అక్రమంగా వసూలు చేస్తున్న మీసేవ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) పీడీఎస్‌యూ నాయకులు గురువారం కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో ప్రతిదానికి రూ.100 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, మీ సేవ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి అలాగే మీసేవ సెంటర్లు ధరల పట్టిక బోర్డు మీసేవ సెంటర్లో ఏమాత్రం ధరల బోర్డు కనిపించడం లేదని వాటి స్థానంలో కొత్త ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి అక్షరాలు పెద్దవిగా ఉండేటట్టు చూడాలని కోరారు. ఈడీఎం నామమాత్రంగా తనిఖీలు చేసి చూసి చూడనట్టుగా మీసేవ సెంటర్లను వదిలి వేస్తున్నారని, మీసేవ సెంటర్లు ఆడింది ఆట పాడింది పాటగా గద్వాల్ జిల్లా వ్యాప్తంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ సెంటర్లను తనిఖీ చేసి మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రాలలో ధరణి రిజిస్ట్రేషన్లలో అధిక వసూళ్లకు పాల్ప డుతున్న మీసేవ నిర్వాహకులు ఒక గుంట పొలం నుంచి ఎకరా వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని,వాటి పై కూడా సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారు. అధిక వసూళ్లు తీసుకుంటున్న మీ సేవ ఆపరేటర్లను ఐడీలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలింపాష , సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడు కార్తీక్, టీఎస్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి సుభాన్, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బీరెల్లి దానయ్య,గంజిపేట కోళ్ల అంజి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ - నవాబ్ పేట

దేపల్లె బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రారంభించడానికి జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి శుక్రవారం ఉదయం 10గంటలకు వస్తు న్నారని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయ కులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళా నాయకులు ఎన్ ఎస్‌యూ ఐ నాయ కులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .

తూ తూ మంత్రంగా అధికారుల అవగాహన

- నిత్యం పదుల సంఖ్యలో ఆటోలలో తరలివెళ్తున్న బాలకార్మికులు
- ఆపరేషన్.. దాడిలో పట్టుబడిన మరుసటిరోజే. యాదావిధిగా కార్మికులుగా పనిచేస్తున్న వైనం
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్,కేటీదొడ్డి, మండలంలోని పలు గ్రామాల నుంచి నిత్యం వందల సంఖ్యలో జిల్లా కేంద్రంలోని పలు సీడ్‌పత్తి తదితర మిల్లుల్లో కార్మికులుగా పని చేసేందుకు బాల కార్మికులు ఆటోలు, బులేరోలలో తరలివస్తున్నారు. బడిబాట పట్టాల్సిన చిన్నారులు సైతం తమ తల్లిదండ్రులతో కలిసి పరిశ్రమలలో కూలీలుగా మారారు. జిల్లా కేంద్రంలోని అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో విఫలం అవుతున్నారని, దీంతో చిన్నారులు విద్యకు దూరమవుతుండటంతో పాటు బాల కార్మికులుగా, బాల్య వివాహాలను అధికారులే ప్రత్యక్షంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎంపీటీసీ స్థానాలలో..

అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

- ఎంపీడీవో జయరాం నాయక్

నవతెలంగాణ - నవాబ్‌పేట

మండల ఎంపీటీసీ స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో జయరాం నాయక్ కోరారు. గురువారం కాంగ్రెస్, బీజేపీ ,బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎంపీడీఓ మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామపంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపీటీసీ స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతిపాదనతో 15 ఎంపీటీసీ స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరుగు తుందని తెలిపారు. గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి నవాబ్ పేట మండలంలో విలీనం చేసిన 12గ్రామ పంచాయతీలను తిరిగి చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు సంబంధించిన 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్ మండలంలో కలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్ర నాయక్ , సూపరింటెండెంట్ గోవిందరెడ్డి, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన వివాహిత యువతి ఆత్మహత్య

నవ తెలంగాణ - మిడ్జిల్



ఉరేసుకొని గిరిజన వివాహిత యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని చేదు గట్టు తండాలో గురువారం చోటుచేసుకుంది. మిడ్జిల్ ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం. చేదు గట్టు తండా చెందిన బిందు(20) అన్న భార్య రాజి రోజు గొడవ పడుతూ ఉం డేది. గురువారం బైరంపల్లి గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ వచ్చి ఉదయం, యాదయ్య గౌడ్, మృతురాలు బిందును దూషించడంతో , మనస్థాపానికి గురై పొలం దగ్గరికి వెళ్లి చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. ఈ సంఘ టన పైనా బిందు తండ్రి నేనావత్ శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు..

బయలు దేరిన కొత్తపల్లి గ్రామ యువకులు

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకులు గురువారం బయలుదేరారు. సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఇది ప్రతి ఏటా వచ్చే ఊరి జాతర కానే కాదు. పన్నెండేండ్లకోసారి వచ్చే పుష్కర కుంభమేళ మాత్రమే కూడా కాదు. నూటనలభైనాలుగేండ్లకొక్కసారి అంటే ప్రతీ మనిషి తన జీవితకాలంలో ఒక్కసారి కూడా సందర్శించవీలులేని అఖండ భారతదేశ జాతర నే ఈ మహా కుంభమేళా అన్నారు. బయలుదేరిన వారిలో నరసింహ, రవి, వెంకటేష్, శివ,రామాంజ, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.


రేవులపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ డే



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని రెవలపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశా లను సందర్శించి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యా యులందరూ పాఠశాలలో విద్యార్థుల ందరికీ అపార్ నెంబర్ జనరేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా జెడ్.పీ. హెచ్.ఎస్ రేవులపల్లి పాఠశాలలో ఇంగ్లీష్ డేను సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులో అందరు విద్యార్థులు పట్టు సాధించాలని, ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని ఎంఈఓ సూచించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మల్లప్ప , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకుని వ్యక్తి మృతి



నవతెలంగాణ- నవాబ్ పేట

మండలంలోని సిద్దోటం గ్రామ సమీపంలోని సుప్పరి చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వలలో చిక్కుకుని మృతి చెందిన సంఘటన ఆ కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. సంఘటన వివరాల ప్రకారం సిద్దోటం గ్రామానికి చెందిన సుప్పరి లింగయ్య (50) బుధవారం చెరువులో చేపల వేటకు వెళ్లి చేపలు పడుతుండగా కాళ్లకు వల చుట్టుకుని ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. దీంతో గురువారం శవం వెలికితీశారు. లింగయ్య మృతి పట్ల ఎలాంటి అనుమానం లేదని అతని భార్య సుప్పరి నర్సమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.